# మాయామాళవగౌళ

కాచిరాజు శేషగిరిరావు



రాత్రి సుమారు 9—0 గంటలైంది. నరసమ్మకు కండ్లు మూసుకు వస్తున్నాయి. అర్ధగంటైతే బుచ్చారెడ్డి శోభనపు ముహూర్తం సమీపిస్తుంది. కాని అంతవరకు నరసమ్మ కూర్చోలేకపోతున్నది. ప్రొద్దుటినుంచి ఒకటేపని; తెరిపిలేనిపని. పనికంటే భారమైన హృదయపు కోత. మనస్సు వికారంగా ఉంది. వాంతి అయింది. 'మందు తీసుకోవాలేమో! ఒకసారి సాతాని జియ్యరును కలవాలె' అనుకొంది నరసమ్మ.

దీపావళి కథల పోటీలో కన్సొలేషన్ బహుమతి పొందినది

ముత్తైదువులు ఏమో గడగడ మాట్లాడేస్తున్నారు. మధ్య మధ్య నవ్వులు, పరిహాసాలు. కొత్తపిల్ల...పెండ్లికూతురు తెగసిగ్గు పడుతున్నది. బుచ్చారెడ్డి ఓరచూపు చూస్తున్నాడు. ఆ చూపులు చూచేటప్పటికి ఒళ్ళు మండుకు వచ్చింది నరసమ్మకు. ఎప్పుడైనా తనవైపు చూస్తాడేమో అనే నరసమ్మ ఆశ నిరాశే అయింది. బుచ్చారెడ్డిని చూడడానికి మనస్కరించ లేదు. కళ్ళు మూతలు పడుతున్నాయి. ఒళ్ళు పేలిపోతున్నది. వాంతి మళ్ళీ వచ్చినట్లయింది.

* * *

నరసమ్మ ఇంకా సమర్తకాకముందే పెండ్లి అయిపోయింది. తనంటే ఏమో తెలియని కాలంలోనే నరసమ్మను మరొక తెలియని వారి భారానికి విడిచి, తను శాశ్వతంగా సెలవు పుచ్చుకొన్నాడు ఈ లోకంతో భర్త. అనాటికే నరసమ్మ మొగుడు రోగాలపుట్టయినాడని, వాటితోనే కుళ్ళి కృశించి చచ్చాడని అంటూంటారంతా. కాని ఇరవై ఏండ్ల ఈనాటి నరసమ్మకు ఆ విషయా లేమీ నిజంగా తెలియవు.

పతివిహీన అయిన నరసమ్మకు గతి భూదేవే అయింది. వరిచేల కలుపు తీయడంతోటే జీవితంలోని మొదటి పుట తెరుచుకొంది. జీవితం అంటే ఏమో తెలియని నరసమ్మకు జీవితంలో మిగిలింది పొలం కూలీ పనులు మాత్రమే. తండ్రి, సోదరులు లేని నరసమ్మకు, తల్లి లచ్చికి జీవనాధారం పొలంలో వచ్చే కూలీ డబ్బులు.

కూలీలు దొరికే కాలంలో పొలం పనులు కూలికి పోయేది. లేని కాలంలో మట్టిపనికి పోయేది. బుడ్డలు రాగానే రాత్రిళ్ళు దొంగతనంగా తెచ్చి కోమటిసెట్టికి వేసేది. ఖర్మ చాలనప్పుడు రాత్రిళ్ళు క్రిందపడి దెబ్బలు తాకించుకునేది. చింతచిగురు, చింతకాయలు కొనకుండా జరిపేది. అన్నిచెట్ల మామిడి కాయలు రుచి చూచేది. ఇన్ని చేసినా జీవితంలో తిండికి జరుగుబాటు కావటం తక్కువైంది.

*జీవితంలో ఏదీ ఒక క్రమంలో ఉండదు. అయినప్పుడు జీవితానికి ఒక క్రమం ఎలా సిద్ధిస్తుంది? మరి ఫలితం అనుభవించడమేనా మనిషికి ఉన్నమార్గం? ప్రయత్నం చేయవచ్చు. కాని పరిణామం ఊహకు అతీతం.*

కడుపునిండా తిండి అనే మాట విడిచి కనీసం దినానికి ఒక్కసారైనా తవిదంబలి దొరకటం లేదు. నెల కొకసారి జొన్నరొట్టె దొరకడం గగనమైపోతున్నది. సంక్రాంతికి సద్దరొట్టె కాదు కదా, జొన్నరొట్టె కూడా దొరకని పరిస్థితి ఏర్పడింది. కొన్నిసార్లు రెండు మూడు దినాలవరకు అంబలి దొరకని సమయా లున్నాయి.

నరసమ్మ యుక్తవయస్కురాలయ్యేసరికి నరసమ్మ తల్లి లచ్చి రంగారావు ఇంటిలో ఆడవంతుకు కుదిరింది. పొలానికి కావలసిన కూలీలను పిలుచుకుపోవటం, పొలంలో కలుపు తీయటం మొదలు కోతలవరకు అన్నిపనుల పైనా అజమాయిషీలో రైతుకు సహాయ పడటం, పొలం పనులకు కావలసిన ఆడ, మొగ కూలీలను తక్కువకాకుండా సమయానికి పిల్చుక రావటం—ఈ ఆడవంతు పనులు. దీనికిగాను అందరికీ ఇచ్చినట్లు కూలీగాక, ప్రత్యేకంగా గంప, కట్ట అని పండిన పంటనుబట్టి గింజలు ముట్టచెప్పుతుంటారు. ఎంత ఎక్కువ పొల ముంటే అంత ఆడవంతువారికి లాభం. రంగారావు ఆ ఊరిలో పెద్ద ఆసాములలో ఒకడు.

రంగారావు దగ్గర లచ్చి ఆడవంతుకు కుదరటం నరసి అదృష్టమని అంద రన్నారు. అది కూడా నిజమే అనుకొంది. వైశాఖమాసంనుంచి దుక్కులు దున్నటం ప్రారంభమైంది. లచ్చమ్మే గాసగాండ్లకు అంబళ్ళు తీసుకపోయేది. దుక్కుల పని అంతా లచ్చమ్మే పూర్తిచేసేది. వైశాఖమంతా నరసి ఇంటి దగ్గరనే ఉండేది. మంటి పని కూలీ ఎప్పుడైనా దొరికితే పోయేది. ఒకటి రెండు ఇండ్లు కట్టడంవల్ల ఇంచు మించు ఈ సంవత్సరం ప్రతిరోజూ నరసికి కూలీ దొరికింది. దుక్కి దున్నే కాలంలోనే లచ్చి నరసిని తన వెంబడి పిల్చుకొనిపోవడానికి ప్రయత్నించింది. కాని పిల్చుకొని పోలేకపోయింది.

జ్యేష్ఠంలో తొలకరి చినుకులు పడ్డాయి. తవిదనారు పోసినారు. నారుకు నీళ్ళుపోసేపని నరసికే ఒప్పజెప్పింది లచ్చి. బుడ్లలు కొట్టడానికి రంగారావు ఇంటికి పోవలసివచ్చేది. నారుకు నీళ్ళు పోయడానికి కొట్టం దగ్గరకు పోవలసి వచ్చేది. రెండుచోట్లా రంగారావు ఉండేవాడు.

తెల్లని పంచె, చారలచొక్కా, జరీకండువాతో కన్పించే రంగారావును చూచేసరికి నరసికి మనసులో ఏదోలా అనిపించేది. ఇంకా కొంచెం ఎక్కువసేపు అక్కడే జాగేది. రంగారావు నరసిని చూచినట్లు కన్పడకపోయినా తననే చూస్తున్నాడని నరసికి అనుమానం. ప్రతి ఉదయం, సాయంకాలం రంగారావును చూడడం మామూలైపోయింది నరసికి. రంగారావు ప్రవర్తనలో కూడా మార్పు కన్పడసాగింది. నరసి వచ్చేటప్పటికి కొట్టం దగ్గర కనిపెట్టుకొని ఉండడం, ఆమె దిక్కే చూడడం, నవ్వడం ఇవన్నీ వానికారపు చేష్టలుగా కన్పట్టినా నరిసికి ఆనందంగానే ఉండేది. వెకిలి చేష్ట లన్పించేవేకావు.

ఈ మధ్యకాలంలోనే తనమీద ఏవో గుసగుసలు ఊళ్లో బయలుదేరినట్లు నరిసికి అనుమానం తోచింది. లచ్చిని అడిగితే నవ్వి ఊరుకుంది. ఈమధ్య లచ్చికి కూడా నరిసిఅంటే



# వెలిగించవే!

శ్రీనివాసకాశ్యప

వెలిగించవే చెలీ
వెలిగించవే
వెలిగించవే దివ్య
దీపావళీ!!
వెలిగించు వెలిగించు
చీకటులు తొలగించు;
తొలగించి సంతోష
మొలికించవే!
మున్ను నరకునితోడ
ముగ్ధయుద్ధము చేసి,
విజయదీపిక నిలను
వెలిగించెనే చెలి!!
మాట తేనియలొలుకు
మూటనీటిని ముంచు;
మానవాళికి మంచి
మార్గమగుపించగా!
వెలుగు జిలుగులనించు;
హాయి హాయనిపించు,
విష్ణుచక్రములాది
వేవేలు కాల్చగా!
మాటలందే శాంతి;
చేతలందుఅశాంతి
చెలగి సంఘములోన
చీకట్లు క్రమ్మినవి!
కన్నెపడుచులు టపా
కాయకాల్చగపడే
సిగ్గనెడి చీకటిని
చీల్చివేగమెదివ్వె!
అణుశక్తియను తిమిర
మావరించిన జగతి
అంధకారముబాపవెలిగించవే!
అందరకు కనువిప్పు
కలిగించవే!!
వెలిగించవే చెలీ
వెలిగించవే
విశ్వశాంతిజ్యోతి
వెలిగించవే!!! ✱

# మాయా మాళవగౌళ

నిర్లక్ష్యం ప్రబలినట్లుంది. ఇంతకుముందు ఒక్క నిమిషమాలస్యమైనా, ప్రాణంపోయినంత పనిచేసేది. కాని ఇప్పుడు ఎంత ఆలస్యమైనా కారణం కూడా అడగడం లేదు. ఈమధ్య ఇంటిలో తవిడంబలి, జొన్నరొట్టెతోపాటు నరిబువ్వకూడా దొరకడం మొదలు పెట్టింది. గింజలెట్లా వస్తున్నాయో తెలియడం లేదు. స్నేహితురాండ్రు ఈమధ్య కనపడటమే లేదు. ఏదో అయోమయంలో నరిసి పడిపోయింది. ఆమధ్య నెవరో కొత్తాయన ఊరిలో కన్పడితే ప్రక్కనున్నామెను ఎవరని అడిగింది. అది అన్నమాటలు తలుచుకుంటే ఇప్పటికీ మంటపుడుతుంది నరసికి. "రంగారావు...నీకు మనూరోండ్లు ఏరూరోండ్లు కూడా కన్పడ్తారే పిల్లా...." 'వెధవముండ. వెధవముండ. ఎంత మాటనింది?' వాడే ఒకనాడు కన్నుకొట్టాడు. మూడోనాటి నుంచి వాడు ఇంతవరకు కన్పడ లేదు. పీడ వదలిందనుకొంది. కాని ఆనాటినుంచి మళ్లా ఎవ్వరూ నరిసిని పలకరించడమే లేదు. నరిసి మాటాడించబోతే దయ్యాన్ని చూసి బెదిరి నట్లు బెదిరిపోతున్నారు. తన ముఖం అంత అసహ్యంగా ఉందేమో! అనుకొంది.


ఆషాఢం వచ్చింది. తడిదనారు నాటడానికి వానచినుకులు పడ్డాయి. వానలో తడిసినారు నాటడమంటే చాల ఆనందంగానే ఉంటుంది. వానతుంపరులు పడినప్పుడు చెట్లక్రింది కురకడం, తగ్గగానే వచ్చి నాటడం, ఈమధ్య తడువడం—అదంతా ఒక తమాషాగా ఉంటుంది. దానికితోడు రంగారావు ఎప్పుడూ వెంబడే ఉంటున్నాడు. పదిహేను ఎకరాల పొలంలో తడిసినారు నాటడం పదిరోజులు పట్టింది. పదిరోజులు సన్నగా తుంపర పడుతూనే ఉంది. ఆ వానలో నాటడం, ఈదరగాలి— ఇంటికిపోతే మరో పొడిబట్టకూడా లేదు. పది రోజులువాని చల్లబట్టలతో ఉండుంతో జ్వరం వచ్చినట్లయింది. ఆ జ్వరం నరిగ్గా ఉన్నది మూడు రోజులే. ఐనా పాతానిజయ్యరు ఐదారుసార్లు వచ్చి చూచిపోయాడు. మందు రోజా ఇస్తూనే ఉన్నాడు. జ్వరం వచ్చిన రోజులలో మోసంబీలు కూడ వచ్చాయి. తల్లినడిగితే, రంగారావు దొరపంపినాడని చెప్పింది. 'పాపం, మామంచిరాజా. రెండురోజులు జ్వరంతో పడితే ఇన్ని మోసంబీలు పంపినాడు. ఒకసారి వచ్చికూడా చూచిపోయినాడు' అనుకొంది నరిసి. ప్రక్కఇంట్లో ముసలితాతకు నెలరోజులు జ్వరం వచ్చినా ఎవ్వరూ ఇన్ని గంజినీళ్ళుకూడా పోయలేదు. నరిసే పాపమని ఒకనాడు గంజి పోస్తే కక్కుకున్నాడు ముసలితాత. దానితో భయమేసి మళ్ళీ తిరిగి చూడలేదు. నెల్నాళ్ళ తరువాత చచ్చిపోయినాడని అన్నారు. ఉప్పు రోండ్లేమో పూడ్చిపెట్టినారు. 'రంగారావు లేకుంటే తన గతికూడా అంతే అయ్యేదేమో!' అనుకుంది నరిసి.

జ్వరం తగ్గిన రోజున పలుకరించాడు— "ఏంనరిసీ! తగ్గిందా?" అని.మొదటిసారి మాట్లాడడం నరిసికి సిగ్గేసింది. ఎప్పుడు వచ్చిందో ఏమో లచ్చి, "దొరడుగుతుంటే, చెప్పవేమే పిల్లా?" అంది. నరిసి ఏమి చెప్పిందో ఏమో నరిసికే తెలియదు. కాని వచ్చి వెళ్ళిపోయాడు రంగారావు. అప్పుడు కుంచుకుపోయినట్లయింది. ఇంటికి పోయి చాపమీద బోర్లా పడుకొంది. లచ్చి వచ్చి పిలిచే అంతవరకు ఒళ్లే తెలియ లేదు! 'ఎందుకో?' అనుకొంది నరిసి.

ఒకరోజు కట్టెలకు పోయివస్తున్నది నరిసి. చీకటి పడలేదు. కాని పొయంత్రమయింది. నరిసి వెంబడి వచ్చిన వాళ్లందరూ వెనక్కే తగ్గి పోయారు. ఎంత పిలిచినా వెంట రాలేదు. వారివెంట మెల్లగా పోదామనుకొంటే, అభి మానం అడ్డువచ్చింది. 'వాళ్ళెంబడే పోవాలా? వాయెంబడే వస్తారు తొందరగాపోతే' అనుకొంది నరిసి. కాని వారు వెంబడి రాలేదు. సరికదా, ఇంకోదారిన కూడా పోయారు. ఊరిలోకి పోయే వరకు వాళ్ళు కలిసే మార్గమే లేదు.

మోడ మేసింది. ఉరుమురుమింది. మెరుపు మెరిసింది. పెద్దవాన కురవడం మొదలు పెట్టింది. చుట్టూచూస్తే దగ్గరలో రంగా రావు పశువుల కొట్టముంది. దాంట్లోకే దూరింది నరిసి. అక్కడ జీతగాండ్లు ఉన్నారు. కాని నరిసి పోగానేఅందరూ అంత వానలోనే తలో దారిన పోయారు. కొంచెం సేపట్లో రంగా రావు చత్రీవేసుకొని వచ్చాడు. నరిసికి ఒళ్ళు కుంచుక పోయినట్లయింది. కట్టెలమోపు ఇంతవరకు నెత్తిమీదనే ఉంది. రంగారావు కొట్టంలోకి రాగానే, నరిసితో ఏమో అన్నాడు. అది గాలిహోరులో వినిపించ లేదు. రంగారావు కట్టెలమోపు అందుకొన్నాడు. యాంత్రి కంగా దింపేసింది నరిసి. ఒక మెరుపు మెరిసింది. రంగారావును ఆ మెరుపులోనే చూచింది నరిసి.

మళ్ళీ హోరుగాలి వీచింది. రంగారావు ఏమో అన్నాడు. కాని వినబడలేదు. "దొరా" అంది నరిసి. ఏమని వినిపించిందో తెలియదు. రంగారావు గట్టిగా చెయ్యి పట్టుకున్నాడు. ఎట్లో అనిపించింది నరిసికి. చేయి విదిలించు కొంది. కానీ శరీరం మండుతున్నది. రంగారావు



సాయంకాలే

ఫోటో—పి. రామారావు (రాజమండ్రి)

మీదపడి నమిలి మింగేస్తామన్నంతకోపం వచ్చింది. రంగారావు ఒక పావలా విసిరివేశాడు. అది క్రింద పడింది. అంతలోనే జీతగాడు వచ్చి ఏమో చెప్పాడు. అది వినిపించలేదు నరసికి. రంగారావు వెళ్ళి పోయాడు. నరసికి ఉండ బుద్ధి పుట్టలేదు. కష్టంమీద ఎత్తుకుంది. పావలా తీసుకొంది. వానలో తడుస్తూనే వెళ్ళిపోయింది. దారిలో ఎదురైన రంగారావు గాసగాడు వెకిలి నవ్వు నవ్వి పలకరించాడు. ఇంటికి చేరగానే అవ్వ కష్టంమీద పడుకుంది.

"ఇంత తొందరేమొచ్చిందే? వానెళ్ళిన తర్వాత వస్తే మాయె? కొట్టమేమన్నా వెలుస్తుందా ?" అంది. కొట్టంలోకి పోయిన సంగతి తల్లికెట్లా తెలిసిందో నరసికి తెలియదు.

• • •

నక్షత్రాలు, నిశీధులు విచ్చుకుంటున్నాయి. ఏమో! ఎవరి ఉత్సాహం వారిదే. నిరాశగా నరసి ఒక్కసారి నవ్వుకుంది నరసి. కడుపులో దేవినట్లయింది.

"అమ్మా!" అనుకొంది నరసి.

ఎవ్వరూ పలకలేదు. మళ్ళీ ఒక్కసారి పిలుస్తామనుకొంది. కాని పిలువలేకపోయింది. లోపలినుంచి ఒక్కసారిగా పెద్దనవ్వు వినిపించింది. కండ్లు మూసుకుపోయాయి.

• • •

శ్రావణం వచ్చింది. జోరువానలు. చెరువులు గట్లు తెంపుకొన్నాయి. వాగులు పొంగాయి. చలిగాడ్పులు మొదలైనాయి. నరినాట్లు మొదలైనాయి. అవ్వి పనిచేయడం తగ్గించింది. అడవంతుకు పోవడం తగ్గించింది. నరసికి పనెక్కువైంది. సామాన్యంగా నరసే అన్నిపనులకూ పోయేది. ఏపనిచేసినా తక్కువ వారు ప్రత్యేకత ఆమెకిచ్చేవారు. ఓర చూపులు చాటుగా చూచేవారు ఎక్కువైనట్లు అనుమానం కలిగింది నరసికి. రంగారావు మామూలుగానే ఉన్నాడు. కాని ప్రతి విషయంలో నరసితో మాట్లాడటం, ఆమె చెప్పినట్లే చేయడం ప్రారంభించాడు. నరసి కూడా మాట్లాడడానికి ఎక్కువ ఉత్సాహం చూపించేది. రంగారావు జరీ కండువాతోపాటు ఛత్రికూడా తెచ్చుకోవటం మొదలుపెట్టాడు.

ఒకనాడు నారునాటుతుంటే వాన రావడం ప్రారంభమైంది. సన్నటిముసురు కాస్తా జడివానగా మారింది. నారునాటే కూలీలంతా గుడిసెలోకి పోయారు. వానవచ్చేముందు చూడలేదు నరసి. నరసి కొంచెం వెనకబడింది. రంగారావు వెనకబడ్డాడు. రంగారావు ఛత్రిలోనికి నరసిని పిల్చాడు. నరసి కూడా ఛత్రికిందనే నడిచి గుడిసెవరకు పోయింది. అమ్మలక్కలు నవ్వుకున్నట్లు అనుమానం కలిగింది. కాని ఎవ్వరూ ఏమీ అనలేదు. తలెత్తి చూడలేదు. నరసికి ఏదో ఒకవిధమైన సంతోషం కలిగింది. గర్వం తల ఎత్తింది. అహంకారం పడమాపింది. ఆభిజాత్యం రేకెత్తింది. రంగారావుతో పని లేకున్నా పోయి నవ్వుతూ ఏదో మాట్లాడింది. ఏం మాట్లాడిందో నరసికి తెలియదు. రంగారావుకు తెలియదు. ప్రక్కనున్న వాళ్లకు తెలియదు. అతడు నవ్వినాడు. ఎందుకు నవ్వినాడో అతనికి తెలుసేమో?

ఆనాడు రాత్రే... నరసికి బాగా గుర్తుంది. సాయంత్రం ప్రారంభమైన వాన మర్నా తెల్లవారేంత వరకు వదల లేదు. ఆ వానలోనే అవ్వి, నరసిని రంగారావు ఇంటికి పంపింది. చలిలో తడిసి ముద్దై, గాలికి వణికే శరీరంతో ఒంటికి అంటుకుపోయిన తడిగుడ్డలతో రంగారావు ఇంటివరకు పోయింది. కాని లోపలికి పోలేకపోయింది. దీపపుకాంతి శరీరంపై పడడంతో తలెత్తుకోలేకపోయింది. తిరిగి పోవడానికి మళ్ళింది. హోరుమని చలిగాలి. శరీరం గజగజ వణికిపోతున్నది. గోడవారుకొని పోతుంటే, ఎవరో మడిసి తగిలాడు. వాడు నరసిని గట్టిగా పట్టుకొన్నట్లయింది. ఒక్క విదిలింపుతో విదిలించి రంగారావు ఇంటిలోకి జారపడింది. రంగారావు మన్మథుని ఆకారంతో, ఎర్రపడ్డ కండ్లతో, మైకంలోనున్న నరసికి అనాథరక్షకుడుగా కన్పించాడు. రంగారా వనాథరక్షకుడే.

నరసమ్మ ఆనాడు రాత్రి పన్నెండు ఘంటలకుగాని ఇంటికి చేరలేదు. తెల్లవారేంతవరకు నిద్దుర పోలేదు. మరునాడు పనికి తల్లినే పంపింది. పొద్దుపోలేదు. రంగారావు ఇంటికి పోయింది. "వచ్చినావు, ఏం పిల్లా?" అని పలకరించిన రంగారావు తల్లికి సమాధానం చెప్పలేకపోయింది. రంగారావు తల్లి పెద్ద ముత్తైదువ. కాళ్ళనిండా పసుపు. చేతులకు గాజులు. పెద్ద కుంకుమబొట్టు. ఎర్రగన్నేరు పూలదండ. పసుపుతో పచ్చబడిన చెక్కిళ్ళు. నరసికి ఆనాడు భర్తలేనిలోటు కొట్టవచ్చినట్లు కనిపించింది. నరసమ్మ కులంలో మారు మనువులున్నాయి.

'ఎవరితోనైనా చీర కట్టించుకుంటే.. కుంకుమపెట్టవచ్చు. పూలు ముడుచుకోవచ్చు.

ఎండికడియాలుతీసి రంగుగాజాలేసుకోవచ్చు. ఎన్నో అందాలు మొగుడితోపాటు వస్తాయి. ఎంత సంతోషంతో ఉందో చూడు ఆముత్తైదువ' అనుకొంది నరిసి మనసులో.

భాద్రపదం వచ్చింది. జొన్నచేలో మనిషి కన్పించడం లేదు. జొన్న కంకులువేసింది. కావళ్లు మొదలవుతున్నాయి. ఒకనాడు నరిసి జొన్న చేలోనుంచి వస్తున్నది. రంగారావు ఎదురు వచ్చాడు. సిగ్గుతో ప్రక్కకు తప్పుకుంది. జొన్నకంకులు మరుగువుచ్చాయి. రంగారావు ఆవైపే నడిచాడు. బాటలో జనం తిరగడం మొదలుపెట్టారు. బయటికి పోవడానికి సిగ్గేసి నరిసి చేనిలోపలికే పోయింది. రంగారావు నరిసి వెంబడే పోయాడు. నడిచేలోకి పోయి ఇద్దరూ నిలిచిపోయారు. సూర్యుడు ఇంకా మరుగు పడలేదు. పడమటి కొండల్లో ప్రస్థానానికి సిద్ధంగా ఉన్నాడు.

"రాత్రికి చేని కావలి కాస్తావా?" అన్నాడు రంగారావు.

"వస్తా. ఏం?" నరిసి ప్రశ్నలో తృష్ణ, ఉత్తర్వులో ఆశ్చర్యం గోచరించాయి. పెద్దవైనకండ్లు ఇంకా పెద్దవైపోయాయి. జొన్న కంకులకు తగిలిన పైటచెరుగు ఉరోజాలకు దూరమైంది.

రంగారావు నరిసిలో తృష్ణ చూచాడు. సంతోషం చూచాడు. అందం చూచాడు. ఆకర్షణ చూచాడు. ఒక్కసారిగా కౌగలించుకొని "ఇందుకు" అన్నాడు.

ఒకసారి 'హిప్నొటైజ్' అయిన వ్యక్తి మరొకసారి సులభంగా కాగలిగేటట్లు, రెండవసారి సులభంగానే లొంగిపోయింది నరిసి. కాని నరిసిలోని నరసమ్మ మేల్కొనే ఉంది.

"అయ్యా, నేను చీర కట్టించుకొందామను కొంటున్నాను."

"ఓ! దానికేం? నేకట్టిస్తా." అర్థంకాకున్నా రంగారావు అన్నాడు.

నరిసికి దానితోటే సంతోషం అయింది.

భాద్రపదం పోయి ఆశ్వయుజం వచ్చింది. శారద రాత్రులన్నీ సిరిసాలే అయిపోయినాయి. నరిసి రంగారావుల సంబంధం, ఇప్పుడు గ్రామంలో కొత్త కాదు. చర్చా విషయం అసలే కాదు. అది పాతపడిపోయినట్లనిపించింది. ప్రతిదినం జొన్నచేని కావలికి రంగారావు, నరిసే వచ్చేవారు. వారు కావలే కాసేవారు. ఒకనాడు జొన్నకంకుల దొంగతనం జరిగింది. దానితో జొన్న చేనికావలి మరి ఒకరికి అప్పగించబడింది.

జొన్నచేల కోతలు మొదలైనాయి. మెట్టపైరులపని పూర్తి కావచ్చింది. వెన్నెల రాత్రులలో ఒంటరిగాగడుపడం నరిసికిదుర్భరమైపోయింది. రంగారావు కన్పడడంలేదు. ఎప్పుడైనా కన్పడితే పలకరించకుండానే పోతున్నాడు. ఒకసారి తనే పలకరించబోతే తప్పించుకొనిపోయినట్లు అనుమానించింది నరిసి.

ఒకనాడు రంగారావును అడిగింది: "చీర



ప్రియసమాగమం (భువనేశ్వర్) ఫోటో—గున్నేశ్వరరావు గోవింద్ (ఖర్గపూర్)

ఎప్పుడు కట్టిస్తావు?"—అని.

"రేపే కొనుక్కో?" పదిరూపాయలనోటు చేతిలో పెట్టాడు.

ఏడుపు వచ్చింది నరిసికి.

"చీరకట్టియ్యడమంటే మనువు చేసు కొనడం. చీరకొనియ్యడం కాదు."

రంగారావు మొగం రక్తహీనమైపోయింది. ఒక్కక్షణం కూడ అక్కడ నిలువలేదు. తర్వాత పదిదినాలవరకు నరిసి ఎంత ప్రయత్నంచేసినా రంగారావు దొరకలేదు.

• • •

పాపం కొత్తపెండ్లి కూతురినేమో హేళన చేస్తున్నారు. ఆ అమ్మాయి సిగ్గుపడుతున్నది. తమలపాకుల చిలుకలు చుట్టించి ఇప్పిస్తున్నారు. అంతా నవ్వుల మయం. నరసమ్మ ప్రక్కన కుక్కపిల్ల వచ్చి పడుకొంది. దాన్ని అదిలిస్తా మనుకొందికాని చెయ్యి కదల్చలేని స్థితిలో ఉంది. నిస్సహత ఆవరించింది.

"అమ్మా!" గట్టిగానే పిల్వానుకొంది నరిసి. కాని ఎవ్వరూ రాలేదు. మళ్ళీ ఏమో అంది. అది నరిసేకే వినిపించలేదు.

• • •

ఆశ్వయుజంలో మెట్టపైరుల కోతలు పూర్తయ్యాయి. నరిసి మునుపటిలా ఉత్సాహంగా ఉండాలని ప్రయత్నం చేసినా ఉండలేకపోతున్నది. ఏమిటో వాంతులు ఎక్కువైపోతున్నాయి. ఎప్పుడూ, ఏవో విచిత్రమైన కోర్కెలు పుట్టేవి; దొంగతనంగా మన్నుతినాలని, చలిగాలిలో స్నానం చేయాలని. వీటికి అర్థం పర్థం లేకుండా పోతుంది. ఒకనాడు వాంతి చేసుకొంటూంటే లచ్చి చూచింది. ఆనాడంతా లచ్చి ఎక్కడెక్కడో తిరిగింది. ఏమేమో చేసింది. రాత్రి రంగారావు ఇంటివరకు నరిసిని తోడుకొని పోయింది. రంగారావు ఆనాటినుంచి ఈనాడు మళ్ళీ కనపించాడు. కాని మునుపటిలా లేడు. మతి చెడినట్లున్నాడు నరిసి దృష్టికి. నరిసి మొగమే

# మాయా మాళవగౌళ

చూడలేదు. లచ్చితో మాట్లాడాడు. మళ్ళీ లచ్చి, నరసి తిరిగి వచ్చారు. నరసికి సంగతి తెలియ లేదు.

సాతాని జియ్యరు మరునాడు వచ్చి ఏదో మందిచ్చాడు. నరసమ్మకు అనుమానం తోచింది. కాని మందు తీసుకోనక తప్పలేదు. రెండు దినాలు లేవలేకపోయింది. మళ్ళీ మామూలైంది. కాని ఆనాటినుంచి ఏదో మానసిక బాధలాంటిది బాధింపజొచ్చింది. ఏదో దిగులు. ఏదో బెంగ. నరసమ్మ సంగతి నరసమ్మకే తెలియడం లేదు. ఊళ్ళోవాళ్ళు మళ్ళీ విపరీతంగా నరసమ్మతో మాట్లాడటం మొదలుపెట్టారు. ఇంతవరకు వెలివేయబడినట్లున్న నరసమ్మ ఇంతమంది మాట్లాడడంతో తికమకపడిపోయింది. ప్రతి వాడూ మాట్లాడే మాటలో అవహేళన ధ్వనించేది. ప్రతి స్త్రీ మాట్లాడే మాటలో కృత్రిమ ఆప్యాయత గోచరించేది. కారణం తెలిసేది కాదు. అనుమానం విచ్చిపోయేది కాదు. 'ఒకసారి కన్నుకొట్టినందుకే వాడెవడో కన్పించకుండా పోయాడే? వీళ్ళందరూ అట్లే కన్పించకుండా పోయింటే బాగుండేది' అనిపించేది నరసమ్మ మనసుకు. కాని అన్నీ పిల్లి శాపాలే అయినవి.

కార్తీకం వచ్చింది. వరిచేల కాపులువచ్చాయి. ఎన్నిసార్లు ప్రయత్నం చేసినా, రంగారావుతో కలవడం పడలేదు. ఎప్పుడూ, ఎవరో ఒకరు వెంట ఉండేవారు. లేకున్నా నరసి మాట్లాడబోయేవరకూ వచ్చి చేరేవారు. అసలు రంగారావు వరిచేల కాపుకుకూడా రావడం లేదేమో అని నరసికి అనుమానం. ఎందుకో ఈ నిరాదరణ అనుకొంది.

వరిచేల కాపుకు పోవడం కూడ కష్టమనిపించేది. నరసికి. ఊరిలోని మొత్తం మంది ఒకరి తరువాత ఒకరు నరసి వద్దకు వచ్చి వెళ్ళేవారు. తెల్లవార్లూ నరసిని పండుకోనిచ్చేవారు కాదు. వాండ్లు పండుకునేవారు. ఏవేవో సరసాలాడేవారు. నరసికి ఏమీ తోచేదికాదు. ఎక్కువగా మాట్లాడటం మొదలుపెట్టితే మొగం మాడ్చుకుని ఏడ్చేది...

ఆనాడు రంగారావు శోభనం అన్నారు. నరసికి మనసులో మనసు లేదు. ఉదయం లేచేవరకే బారెడు ప్రొద్దెక్కింది. శోభనం పనులు చెయ్యడానికి నరసే పోవలసి వచ్చింది. నరసితో తిరిగిన రంగారావుకు మరో స్త్రీతో సంబంధం కల్పడానికి నరసినే వినియోగించిన విధి, అంతకంటే కఠినశిక్ష మరొకరికి ఇవ్వలేదు.

నరసమ్మకు పారిపోదామని బుద్ధి పుట్టింది. ఎక్కడికీ పోలేకపోయింది. ఆత్మహత్య చేసుకుందామనుకొంది. చెరువుకట్టవరకుపోయింది. అక్కడ బుచ్చారెడ్డి పలకరించబోయాడు. తిరిగి ఇంటికి వచ్చింది. నరసమ్మ మనసు మొద్దుబారింది.

లచ్చివచ్చి రంగారావు ఇంటికి సున్నం కొట్టడానికి నరసిని పిలిచింది. మొద్దుబారిన నరసి మెదడు పనిచెయ్యలేదు. మళ్ళీ పిలిచింది లచ్చి. నరసి ఒళ్ళు స్వాధీనం తప్పింది. తక్కిన కూలీలు త్వరపెడుతున్నారు. లచ్చికి ఒళ్ళు స్వాధీనం తప్పింది. ఒక్కసారిగా సిగం నిండినట్లయింది. నరసమ్మ తన జీవితంలో మొదటిసారిగా దెబ్బలు తిన్నది. సున్నం కొట్టడానికి బయలుదేరింది. కాళ్ళు తడబడ్డాయి. మళ్ళీ రెండు ఉతికింది లచ్చి. రంగారావేమీ అనలేదు. తక్కిన కూలీలేమనలేదు. నరసితో సరాచికాలాడిన వాండ్లేమన లేదు. రంగారావు తండ్రి మాత్రం, "పిలంత బిడ్డనెందుకు కొడ్తావే లచ్చీ!" అన్నాడు. లచ్చి ఏమీ అనలేదు. బహుశా కండ్లనీరు గుక్కుకొని ఉండవచ్చు.

నీళ్ళకు బిందెనెత్తుకొని కొంచెం దూరం పోయింది. రంగారావు అదేపంచ, చారల చొక్కా, జరీ కండువాతో హుందాగా పోతున్నాడు. అక్కడనే అకస్మాత్తుగా నిల్చిపోయింది నరసి. తూలినట్లయింది. గోడకానుకొంది. వెనుకనుంచి లచ్చి కేకలు లీలగా వినిపిస్తున్నాయి. ఎవరో ప్రక్కనుంచి పోతున్నారు. పాపం ఎవరో నరసికి తెలియని వ్యక్తి, "ఎందుకమ్మా, మళ్ళా దెబ్బలు తింటావు. నీళ్ళుతే. పో" అన్నాడు. దానితో నరసికి దుఃఖం పొంగి వచ్చింది. గట్టిగా ఏడ్చింది. మనసు తేటపడినట్లయింది. వైరాగ్యం లభించినట్లయింది. యాంత్రికంగా అన్ని పనులూ పూర్తిచేసింది.

అన్నిపనులూ పూర్తిచేసిన నరసికి, రాత్రి పూట శోభనం గదిలోనికి పెండ్లికూతురును పంపేటప్పటికి ఉండబుద్ధి కాలేదు. దూరంగా పోదామనుకొంది. పారిపోయింది. కాని బలవంతంగా పట్టుకొని వచ్చారు. అందరిలోకి ఎబ్బెట్టుగా కన్పించింది నరసి. అమ్మలక్కలు నవ్వుతున్నారు. తన్నుచూచే నవ్వుతున్నారని గ్రహించడానికి నరసికి ఎంతోసేపు పట్టలేదు. కానీ, దూరం పోలేక పోయింది. తప్పించుకోలేక పోయింది. లచ్చి చూపు నరసిమీదనుంచి జరుగనేలేదు. రంగారావు నరసిని చూడను కూడ లేదు. కానీ పెండ్లి పిల్ల మాత్రం ఈర్ష్యా దృష్టితో రెండుమార్లు చూచినట్లయింది. నరసి పెండ్లిపిల్లను చూడలేకపోయింది. రంగారావును చూడలేదు. రంగారావు నరసినీ చూడలేదు. నరసే పెండ్లి కూతురును గదిలోనికి పంపి వాకిలి వెయ్యవలసి వచ్చింది. పెండ్లి కూతురు శరీరం తాకిన నరసి నిప్పుముట్టుకున్న బాధ అనుభవించింది. కరెంట్ షాక్ తిన్నట్లుగా వాకిలి వేసిన నరసమ్మ అట్లే వాకిలికానుకొని పడిపోయింది. కాని ఎవ్వరూ కదుపలేదు. పలకరించలేదు. లచ్చే కొంతసేపు తర్వాత బయటకు తీసుకొని పోయింది. నరసిని కరచుకొని కరువుతీర ఏడ్చింది లచ్చి, గ్రుక్క త్రిప్పుకోకుండా. సమాధిస్థితిని పొందిన సాధువువలె నరసమ్మ నిశ్చలంగా ఉంది.

• • •

లోపల నిశ్శబ్దం ఆవరించింది. గాజుల గలగలలు, ఎప్పుడో చిన్న చిన్న కిసకిసలు, గుసగుసలు తప్ప ఇంకేమీ వినబడటం లేదు. నరసి ఒక గాఢమైన నిట్టూర్పు విడిచింది. నరసి ఏమో అనబోయింది; అనింది. ప్రక్కలోనున్న కుక్కపిల్ల లేదు. లచ్చి ఎక్కడకు పోయిందో? ఎవడో దూరంగా వస్తున్నాడు. దగ్గరగా...నరసి దగ్గరగా ఇంకా దగ్గరగా.....

"అమ్మా!"....

బుచ్చారెడ్డి ఆనాటి రాత్రే వచ్చాడు, బయట పడుకొన్న లచ్చి దగ్గరకు. తాను తప్పక చీరకట్టిస్తానన్నాడు. తన్ను నమ్మమన్నాడు. చేతిలో చేయివేసి చెప్పాడు. ఆడుకొన్నాడు. నరసి నమ్మింది. రంగారావు గదిలోని గాజుల చప్పుడు వినలేకపోయింది; వినక పోలేక పోయింది. బుచ్చారెడ్డి ఆడువంతైంది నరసి.

జన్మలో రెండవసారి మళ్ళీ ఈనాడు లచ్చితో దెబ్బలు తిన్నది నరసి. సాతానిజియ్యరు మందు ఇంకా తీసుకొనలేదు. కడుపులో దేవుతున్నట్లున్నది. ఇంకా ఎంతసేపో ఈ పీడ! ఇంకా ఎన్ని పాపాలుచెయ్యాలో! బ్రతుకుతెరువు లేకపోలేదు, ఈనాడు. చీరకట్టించుకుందామన్న కోరిక పోలేదు. లోకంమీద ద్వేషం పెరుగలేదు. నరసికి ఒంట్లో ఎట్లో ఉందనిపించింది. లేవడానికి ప్రయత్నం చెయ్యబోయింది; చెయ్యలేకపోయింది; పడిపోయింది.

లేవడానికి ప్రయత్నం చెయ్యబోయింది. లేచాననుకొంది. కూర్చుందామనుకొంది. కూర్చున్నాననుకొంది. ఏమేమో చెయ్యాలనుకొంది; అన్నీ చేశాననుకొంది. తృప్తిచేకూరినట్లయింది.

రంగారావు కన్పించాడు. పంచె, చారలచొక్కా, జరీకండువా. బుచ్చారెడ్డి కన్పించాడు. నీలైన పాంటు, లోపలికేసిన చొక్కా, ఎప్పుడూతియ్యని నల్ల కండ్లద్దాలు. వాండ్లను చూచి తలతిరిగినట్లయింది. ఎవడో వస్తున్నాడు. మంచి పసందైన శరీరం. ఉక్కు గుండులా ఉన్నాడు. ఏమేమో ఆలోచించింది నరసి. అన్నీ జరిగినట్లనిపిస్తున్నాయి.

కుక్కపిల్ల మొరిగినట్లయింది. సంధ్యావాయువులు వీచసాగాయి. పడకగదిలోనుంచి బుచ్చారెడ్డిభార్యా సమేతుడై వచ్చాడు. లచ్చి వచ్చి నరసిని లేపింది. కుక్కపిల్ల మొరిగింది.

మాయామాళవగౌళరాగం పాడే ఒక సంగీత విద్వాంసునిగొంతు జీరపోయింది.

ఒక మహాకవి విశ్వవిపంచి అపస్వరం పలికింది.

ఒక వ్యథితహృదయమూకహృదయం రోదించింది.

గతిలేని పక్షి అయినా ఒక జీవి జీవించి ఉంది. విశ్వవ్యాప్తంగా శుకపికాలు ఏమిటోచాటాయి.★